# గులాబీ జెండాతోనే సంక్షేమం

- కాంగ్రెస్‌ను నమ్మితే అంధకారమే • బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు
- వీర్నపల్లిలో ముఖ్య కార్యకర్తల సమావేశం • పార్టీ శ్రేణులతో కలిసి మండల కార్యాలయం ప్రారంభం



ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు

వీర్నపల్లి, అక్టోబర్ 30: గులాబీ జెండాతోనే సబ్బండవర్గాలకు మేలు జరుగుతుందని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను నమ్మితే మళ్లీ అంధకారమేనని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పేర్కొన్నారు. సోమవారం వారు మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూలతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. వ్యవసాయానికి మూడు గంటలు సరిపోతదంటున్న కాంగ్రెస్ పార్టీ నేతల మాటలు నమ్మితే.. తెలంగాణ రాష్ట్రం మళ్లీ అంధకారం అవుతుందన్నారు. రాష్ట్రం వస్తే చిమ్మచీకట్లేనని నాటి ఆంధ్ర పాలకులు అవహేళన చేస్తే, దేశంలో ఎక్కడాలేని విధంగా విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి, 24గంటల కరెంట్ ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తండాల రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. మంత్రి కేటీఆర్ చేసిన అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తున్నదని వివరించారు. ప్రతి కార్యకర్తా క్షేత్రస్థాయిలో ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. రామన్న గెలుపు ఖాయమైపోయిందని, లక్షకు పైగా మెజార్టీ తీసుకువచ్చేందుకు అందరూ కృషి చేయాలన్నారు. అంతకుముందు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్బీఎస్ మండల కన్వీనర్ ఎడ్ల సాగర్, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, మండల కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, యువజన విభాగం మండలాధ్యక్షుడు సామల్ల దేవరాజు, ఎస్సీ విభాగం మండలాధ్యక్షుడు మల్యాల అశోక్, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు గుగులోత్ కళ, ఎస్టీ విభాగం మండలాధ్యక్షుడు దర్సింగ్, సర్పంచులు దినకర్, మల్లేశం, లింగం, ఉప సర్పంచ్ బోయిని రవి, నాయకులు సురేశ్‌నాయక్, భాస్కర్, సంతోష్, రంజిత్, రఫీ, రామస్వామి, గంగయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రంలో అంధకారమే

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినపల్లి రవీందర్‌రావు
- బోయినపల్లి, దుండ్రపల్లిలో ఇంటింటి ప్రచారం



బోయినపల్లిలో ప్రచారం చేస్తున్న జోగినపల్లి రవీందర్‌రావు, ప్రేమ్‌సాగర్‌రావు

బోయినపల్లి, అక్టోబర్ 30: కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం మళ్లీ అంధకారంలోకి వెళ్లడం ఖాయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినపలి రవీందర్‌రావు పేర్కొన్నారు. సోమవారం బోయినపల్లి, దుండ్రపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ నాయకులు అమలు కాని హామీలతో ప్రచారానికి వస్తున్నారన్నారు. ప్రజలు వారి మాటలను నమ్మి మోసపోవ్దని సూచించారు. చొప్పదండి ఎమ్మెల్యేగా మరోసారి సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి, కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంతిని చేయాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చెన్నాడి అమిత్‌కుమార్, ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, మండల నాయకుడు కత్తెరపాక కొండయ్య, రైతు బంధ సమితి కన్వీనర్ కొనుకటి లచ్చిరెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, సర్పంచులు ఇల్లందుల శంకర్, బూర్గుల నందయ్య, కన్నం మధు, చిందం రమేశ్, నరేశ్, ఎంపీటీసీ అక్కెనపల్లి ఉపేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్బీ ఎస్ జిల్లా సభ్యుడికి ఎమ్మెల్యే పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

రామడుగు, అక్టోబర్ 30 : రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు వీర్ల సంజీవరావు మాతృమూర్తి సత్తమ్మ సోమవారం మృతి చెందగా, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వేంకటేశ్వరరావుతో కలిసి పరామర్శించారు. సంజీవరావును ఓదార్చి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఇక్కడ మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు, గోపాల్‌రావుపేట ఏఎంసీ చైర్మన్ మామిడి తిరుపతి, మాజీ ఎంపీపీ తౌటు మురళి, ఆర్బీఎస్ గ్రామ కోఆర్డినేటర్ పెరుమాండ్ల శ్రీనివాస్ ఉన్నారు.

## నేడు ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

చొప్పదండి, అక్టోబర్ 30: చొప్పదండి మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకెరవిశంకర్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెదురుగట్ట, భూపాలపట్నం, కొలిమికుంట, చాకుంట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం అనంతరం చొప్పదండిలో పార్టీ కార్యాలయం ప్రారంభిస్తారని పేర్కొన్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సుంకెను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించండి

మల్యాల, అక్టోబర్ 30 : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు నిచ్చి చొప్పదండి ఎమ్మెల్యేగా రెండోసారి సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని సుంకె రవిశంకర్ సతీమణి దీవెన ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం కొండగట్టు దిగువన గౌడ కులస్తులతో మాట్లాడారు. కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు మల్లేశంగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు ఉన్నారు.



మల్యాల: కొండగట్టు గౌడసంఘంలో ఓట్లను అభ్యర్థిస్తున్న సుంకె దీవెన

### భారీ మెజార్టీతో గెలిపించాలి

కొడిమ్యాల, అక్టోబర్ 30 : చొప్పదండి ఎమ్మెల్యేగా మరోసారి సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు పిలుపునిచ్చారు. సోమవారం తిర్మలాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావే శం నిర్వహించి మాట్లాడారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగుల పద్మ-మల్లేశం, ఎంపీటీసీ బసనవేని మహేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, గ్రామాధ్యక్షుడు చెట్‌పల్లి హరేందర్ ఉన్నారు.

## అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు



తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

రాంనగర్, అక్టోబర్ 30: అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ అర్బన్ స్టేషన్ పరిధిలో షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 42 కేసులు నమోదు చేసి 11 మందిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ అర్బన్ ఇన్‌స్పెక్టర్ తాతాజీ తెలిపారు. ఇప్పటి వరకు రూ.66,385 విలువైన 60.35 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ముందస్తుగా 12 మందిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. సమయపాలన పాటించని నాలుగు మద్యం దుకాణాలు, బార్లపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. అక్రమ మద్యం, గంజాయికి సంబంధించిన సమాచారాన్ని 8712658808 సెల్ నంబర్ కు తెలియజేయాలని కోరారు.

## కరాటేలో ప్రణీత ప్రతిభ



ప్రణీతను అభినందిస్తున్న ఎస్ఐ తోట తిరుపతి

రామడుగు, అక్టోబర్ 30 : మండలంలోని గోపాల్‌రావుపేట అక్షర హైస్కూల్ విద్యార్థి బండారి ప్రణీత ఈ నెల 29న గోదావరిఖనిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లాస్థాయి కరాటే సెలెక్షన్ 68వ విభాగంలో ప్రథమస్థానంలో నిలిచింది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికకాగా సోమవారం ప్రణీతకు ఎస్ఐ తోట తిరుపతి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అక్షర హైస్కూల్ కరస్పాండెంట్ మినుకుల మునీందర్, కరాటే మాస్టర్ సుంకె రాజు తదితరులు ఉన్నారు.

## చిట్‌ఫండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

విద్యానగర్, అక్టోబర్ 30: అంతర్జాతీయ పొదుపు దినోత్సవం సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా రిజిస్టర్డ్ చిట్‌ఫండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ బస్టాండ్ అవుట్‌గేట్ ఎదురుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా రిజిస్ట్రార్ ప్రవీణ్ కుమార్, సబ్ రిజిస్ట్రార్ ఎండీ తాజుద్దీన్ హాజరై పొదుపు గురించి అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం జ్యూట్ బ్యాగులు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, జాయింట్ సెక్రటరీ నర్సింగరావు, గౌరవాధ్యక్షుడు రాజిరెడ్డి, సభ్యులు కొండా వేణుమూర్తి, పెంట శ్రీనివాస్, చీటి సత్యనారాయణరావు, ఎల్లంకి రంజిత్‌కుమార్, కోమల్‌రెడ్డి, అనంతరెడ్డి పాల్గొన్నారు.




అన్నదానం చేస్తున్న రిజిస్టర్డ్ చిట్‌ఫండ్ వెల్ఫేర్ సభ్యులు

## ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమావేశం



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ లలితాదేవి

విద్యానగర్, అక్టోబర్ 30: జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుకు సంబంధించిన రిజిస్టర్ల నిర్వహణ, ఆయుష్మాన్ పోర్టల్‌లో నమోదు గురించి సోమవారం సిబ్బందికి జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ లలితాదేవి శిక్షణ ఇచ్చారు. ప్రతి శనివారం తమ పరిధిలోని గ్రామాలకు నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్, కుటుంబ నియంత్రణ పద్ధతులపై వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత, డీఐవో డాక్టర్ సాజిదా, ప్రోగ్రాం ఆఫీసర్ జువేరియా, డాక్టర్ చందు, రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.